**చిన్నకథ**

# లైట్ తీస్కో - సబ్జెక్టు మంచిదే!

**- కవన శర్మ**



(ఇందులో ఏదీ నా స్వంతం గాదని హామీ ఇస్తున్నాను - రచయిత)

ఆకాష్, షాలిని ప్రేమించుకొన్నారు. ఇంగ్లీషు సినిమాలు చూసేవారి పారెంట్స్ వారి ప్రేమను సపోర్ట్ చేయాలని డిసైడ్ అయ్యారు. అయినా జంటకి మెంటలెక్కింది. నేను హెల్పు చేషాను. ష్టోరీ ఏమిటంటే....

ఆకాష్‌కి షాలిని షేపులు నచ్చి 'ఐ లవ్యూ' చెప్పాడు. షాలినికి ఆకాష్ టేస్టు నచ్చి ఆలష్యం లేకుండా 'నీక్యూడా షేమ్' చెప్పింది. అల్లా లవ్వెట్ ఫష్టు మాటలు సెటిల్ అయింది. ఇద్దరిదీ ఒకే కాలేజీ. ఇద్దరివీ 'ఇష్కకియా' సెల్సే! ఇద్దరిదీ లల్లీ నెట్‌వర్కే. ఫ్రీ ఎస్సెమ్మెస్సులతో వాళ్ళ లవ్వ దిరింది. కాని కొన్నాళ్ళకి షాదీ ఆగిపోయింది. ఈ కథకి సబ్జెక్టు 'సబ్జెక్టు లేదు.'

ఆకాష్ ఫాదర్ విషాల్ మా ఆఫీసువాడే! మీ అండర్‌లో మీ ట్రైనింగ్‌లో అంటూ నాకు పంపు కొడ్తూ ఉంటాడు. అతను మాటల మాంత్రికుడు అర్థం కావు. ప్రొనౌన్స్ ప్రాపర్లీ అంటానప్పుడప్పుడు. అందుకని అతను ప్రాపర్ నౌన్స్ బదులు ప్రొనౌన్సే వాడ్తాడు. అతను డ్రాఫ్టు పెడ్తే నాకర్థం కాదు. కాని నా బాసు మేల్కోటేనన్ను దిద్దనీడు. ఎందుకంటే విషాల్ రాసింది హైదరాబాద్‌లో ప్రషాత్‌కి అర్థమౌతుందిట.

"దే బోత్ స్టడీడ్ ఇన్ ద సేమ్ స్క్యూల్. దేపర్ఫెక్టెడ్ ద ఆర్ట్ ఆఫ్ ఇన్ ప్రిసైస్ నెస్. ఇతని లెటర్‌కి అతను తను అర్థం చేసుకొన్న దాని ప్రకారం జావాబిస్తాడు. ఇతని కర్థమైనట్టు ఆ జవాబుపై ఇతను ఏక్ట్ చేస్తాడు. యూష్ వల్లీ నథింగ్ ఈజీటు బిడన్ సమ్ టైమ్స్ దడన్ థింగ్ డజ్ నాట్ కాజ్ ప్రాబ్లెమ్స్. ప్రాబ్లెమ్ వస్తే ''యూమెంటీ దిస్'' అంటే యూమెంట్ దట్ అనే బ్లేమ్‌గేమ్ ఉండనే ఉంది. హెడాఫీస్ ఈజ్ ఆల్వేసు రైటు కనక డ్రాఫ్టే కాదు ముఖ్యం. దారా లెవరి చేతిలో ఉన్నాయన్నది ప్రశ్న'' అంటూ ఆయన నాకు గీతోపదేశం చేషాడు.

షాలిని మదర్ ఆషా మా ఆవిడకి సాక్షాత్తు బోన్సాయి ఫ్రెండు ఆమె ఫిగర్ చిన్నది. స్మాల్ ఈజ్ బ్యూటి ఫుల్ అని నమ్ముతుంది. మొక్కలు వాక్యాలు, హాస్పిటాలిటీ ఐ క్యూ అంతా స్మాలే. నామినెస్ వాళ్లింటికి వెళ్లటం తక్కువ. ఆమె వస్తూ ఉంటుంది.

ఒకసారి నేవింటూ ఉంటానని తెలిస్తే నావైపు ''ఈయనంత తెలివి తక్కువ వాడు మరొకరుండరు'' అని ష్టేట్ మెంట్ ఇచ్చింది. ''ఇతను లేడూ!'' అంది ఆషా.

ఈయన నా సర్వనామమని ఇతను ఆషా హబ్బీ యొక్క సర్వనామమని మీరు పోల్చుకొనే ఉంటారు.

ఇటువంటి సంభాషణలో తరువాత జనరేషన్ ఒక ష్టెప్పు ముందుంది. వీళ్ల ప్రొనౌన్సు వాడే వాళ్లు అసలు అదికూడా వాడరు. సబ్జెక్టా లెస్ జనరేషన్.

''మోజైన వాడి గడ్డం సరసానికి వస్తుందా అడ్డం'' అన్నదో అంత్యప్రాసలవాని రాణి అల్లాగే ''వెన్ స్వీట్ ఈజ్ నథింగ్స్ - యూజ్ సబ్జెక్ట్ లెస్ టాకింగ్స్'' అనవచ్చు కాబోలు.

ఒక రోజు షాలిని ఆకాష్ ఒకే కూలింగ్ కోక్‌లో రెండు ష్ట్రాలు పెట్టుకొని వన్ బైటూ సైడ్ బైసైడ్ కూర్చుని తాగుతున్నప్పుడు ''టైమ్ టు మీట్ పారెంట్స్'' అన్నాడు ఆకాష్.

''యూ'' అంది షాలిని

''నెక్స్టట్ సండే'' అన్నాడు ఆకాష్ నోట్లో స్ట్రా తో.

''యా'' అంది షాలిని నోట్లో ష్ట్రాతో.

నెక్స్టట్ సండే వచ్చింది. ఆకాష్ తనింట్లో షాలిని కోసం తన పారెంట్స్‌తో వెయిటింగ్ చేస్తున్నాడు. ఆ సమయంలో షాలిని తన పారెంట్స్‌తో వెయిటింగ్ చేస్తున్నది. ఇద్దరు కంటిన్యూగా వెయిటింగ్ చేసి డిసపాయింటింగ్ అయ్యారు. ఇద్దరు 143 అంటూ ఒకరికొకరు ఎస్సెమ్మెస్ చేసుకొన్నారు. దాని అర్థం 'I hate you' ట

అంతావిన్నాక నేను నా బెటర్ హాఫు, ఆకాష్‌ని, షాలిని వాళ్ళ రెస్పెక్టివ్ పారెంట్స్‌ని మా ఇంటికి టాక్స్‌కి పిలిచాం.

''వీడిదే తప్పు'' అంది ఆషా.

''కాదు దానిదే'' అన్నాడు ఆకాష్.

''ఇద్దరిదీ కాదు. అనని సబ్జెక్టుది. అనుకొన్న సబ్జెక్టుది. నాది ఎవరిదీ తప్పని చెప్పలేని ప్రిడెకమెంట్'' అని అందరికీ అర్థమయ్యేటట్టు చెప్పాను అనుకొన్నాను. ''నాదే ప్రిడికేట్'' అన్నాడు విషాల్. ఆపైన ''సారీ! యే'' అనికూడా అన్నాడు.

''లైట్ తీస్కో! ఐలవ్యూ రా'' అంది షాలిని.

కాంప్రమైజేషన్ కుదిరి పోయింది. కథ 'షుఖాంతం' అయింది.

ఈస్టోరీ లైన్ విన్న దర్శక షికామణి

''సబ్జెక్టు మంచిదే ఆఫీసుల్లో బాక్సులు బద్దలవుతాయి'' అన్నాడు.

ఈ సినిమా చేస్తే నాకు స్క్రిప్టు రైటర్‌గా ఓ మంచి టర్నింగ్ పాయింట్ కావచ్చు.

☆


చిరునామా:

డా.కె.వి.ఎస్.శర్మ

**53, 6th మెయిన్, 5th క్రాస్,**

టాటానగర్, బెంగుళూర్- **560 092**

**Ph. 080-23518461**